లక్ష్యంతోనే ముందుకు సాగండి జిల్లా విద్యాధికారి గోవిందరాజు

నారాయణపేట మే16 (వుదయం ప్రతినిధి)

లక్ష్యంతోనే ముందుకు సాగవచ్చునని కృషి పట్టుదల ఓర్పు తోదేనినైనా సాధించవచ్చునని కష్టంతో కాకుండా ఇష్టంతో అనుకున్న పనిని సులభంగా సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం గోవిందరాజు అన్నారు. శనివారం బాలకేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు కళా వైభవం ఆర్ట్ కల్చరల్ డే కార్యమానికి డి ఈవో ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు సంస్కృతి సాంప్రదాయ కళలు దోహద పడతాయని అన్నారు. చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా బాలకేంద్రంలో 41రోజులపాటు వివిధ కళాంశాల పై వేసవి శిక్షణ నిర్వహిస్తున్నామని తమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని అన్నారు. అంతకుముందు నృత్యం పాటలు డ్రాయింగ్ క్రాఫ్ట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు జ్ఞాపిక ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సి యంవో రాజేంద్ర కుమార్, ఎయంవో విద్యాసాగర్ ,సెక్టోరల్ అధికారి నాగార్జున్ రెడ్డి ,మిడ్డె మిల్స్ అధికారి యాదయ్య శెట్టి ,బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి ,వసంత్ కుమార్, సంగ నర్సింహులు, జ్ఞానమృత ,శ్రీకాంత్, ఏడికే సాయినాథ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక, కరపత్రం ఆవిష్కరణ

సంగారెడ్డి వుదయం.

సంగారెడ్డి పట్టణంలోని వీరభద్ర ఆలయంలో శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమనోత్సవము, శ్రీ మహాత్మ బసవేశ్వర జయంతోత్సవాల సందర్భంగా గోడపత్రిక, కరపత్రాన్ని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా క్రమశిక్షణ కమిటీ సభ్యులు సిహెచ్ బసవరాజ్ మాట్లాడుతూ, మే 23న హైదరాబాద్‌లో ఆల్ ఇండియా వీరశైవ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జగద్గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు. ఆల్ ఇండియా వీరశైవ మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుధీర్ కుమార్ పాటిల్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా నుంచి వీరశైవ లింగాయతులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వీరశైవ జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా హైదరాబాద్‌లో ఆది జగద్గురు పంచాచార్య యుగమనోత్సవము, మహాత్మ బసవేశ్వర జయంతోత్సవాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని గురువుల ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి వుదయం.

తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జర్మనీలో నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. రవికిరణ్ రెడ్డి తెలిపారు. జర్మనీకి చెందిన ప్రముఖ రిక్రూట్‌మెంట్ సంస్థ “బిల్డర్ ఎంప్లాయ్‌మెంట్ ఏజెన్సీ” మరియు జర్మన్ అంతర్జాతీయ సహకార సంస్థ సమన్వయంతో ఈ ప్రత్యేక నియామక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషా శిక్షణతో పాటు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 90 పోస్టులను భర్తీ చేయనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ మే 18, 2026 కాగా, ఇంటర్వ్యూలు జూలై 8 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.తెలంగాణ నివాసితులు లేదా తెలంగాణలో గుర్తింపు పొందిన జీఎన్ఎం / బీఎస్సీ నర్సింగ్ కాలేజీల నుంచి కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 22 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని, జీఎన్ఎం అభ్యర్థులకు కనీసం మూడు సంవత్సరాల అనుభవం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వృద్ధాప్య సంరక్షణ, పాలియేటివ్ కేర్, ఆసుపత్రి సేవలు, ఇంటెన్సివ్ కేర్, జెరియాట్రిక్, కార్డియాలజీ, జనరల్ సర్జికల్, మెడికల్ వార్డ్ వంటి విభాగాల్లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ప్రాథమిక ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి ఆరు నెలల పాటు జర్మన్ భాషా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణలో 70 శాతం మార్కులు సాధించిన వారికి మాత్రమే తదుపరి దశకు అవకాశం ఉంటుందని, అనంతరం B1, B2 స్థాయి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. B1 స్థాయిలో 70 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు.

జర్మనీలో ప్రారంభ వేతనం నెలకు సుమారు 2300 యూరోలు (భారత కరెన్సీలో సుమారు రూ.2.2 లక్షలు) ఉండగా, అనుభవం పెరిగే కొద్దీ నెలకు రూ.3 లక్షల వరకు వేతనం పొందే అవకాశం ఉందని తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను germanytriplewin2025@gmail.com కు ఈ నెల 18వ తేదీ లోపు పంపించాలని సూచించారు.

మిల్లుల్లో ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

*** నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రతి మిల్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి**
*** అకాల వర్షా ల నేపథ్యంలో మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలి**
*** పందిళ్ళ గ్రామంలోని రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

సిద్ధిపేట, మే 16 (వుదయం బ్యూరో)రైస్ మిల్లులలో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యాన్ని తప్పనిసరిగా దిగుమతి చేసుకోవాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో ఉన్న షణ్ముఖ ఇండస్ట్రీస్, గౌరీ శంకర్ ఆగ్రో ఇండస్ట్రీస్, పవన సుత ఇండస్ట్రీస్ లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని, కేటాయించిన ప్రతి మిల్లు లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి చేసుకోవాలని స్పష్టం చేశారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే, స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్లు, ఇతర వాహనాల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని, ఇందుకు మిల్లర్లందరూ పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. దిగుమతిలో ఎలాంటి జాప్యం జరగకుండా ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచి, షిఫ్టుల వారీగా పనిచేయించాలి. గ్రామాల్లో స్థానికంగా పనిచేసే హమాలీలను సమకూర్చుకుని, కొనుగోలు కేంద్రాల్లో వారు సకాలంలో పనిచేసేలా చూసే బాధ్యతను స్థానిక తహసీల్దార్లు తీసుకోవాలి అన్నారు. ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వడం, ట్రక్ షీట్ జనరేట్ చేయడం, OPMS (ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ సిస్టమ్) అప్‌లోడ్ చేయడం వంటి పనులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చెయ్యాలి అన్నారు.మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, తహసీల్దార్ లక్ష్మారెడ్డితో పాటు ఇతర రెవెన్యూ, జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

సేవే పరమోన్నత ధర్మం

*** 27 రోజులుగా నిరంతరంగా కొనసాగుతున్న ఉచిత రాగి జావా అంబలి సేవ**
*** దాతల సహకారంతో ఆదర్శంగా నిలుస్తున్న సేవా కార్యక్రమం...**

దౌల్తాబాద్ మే 15(వుదయం) : సమాజ సేవకు అంకితభావం, మానవత్వానికి నిదర్శనంగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత రాగి జావా అంబలి కార్యక్రమం నేటితో 27వ రోజుకు చేరుకొని విజయవంతంగా కొనసాగుతోంది. సంఘసంస్కర్త, సమతావాది శ్రీ బసవేశ్వరుడు జయంతిని పురస్కరించుకొని గత ఏప్రిల్ 20 వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. దేహమే దేవాలయం.. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే బసవేశ్వరుని మహోన్నత సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ నిర్వాహకులు ప్రతిరోజూ వందలాది మందికి ఉచితంగా రాగి జావా అంబలి పంపిణీ చేస్తున్నారు. మండుతున్న ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక దాతలు ముందుకు వచ్చి సహకరించడం విశేషం.శనివారం కార్యక్రమానికి శ్రీ కృష్ణ సాయి ఫాస్ట్ ఫుడ్ సెంటర్(అంబేద్కర్ చౌరస్తాలో) యజమానులు సట్ట స్వామి, శ్వేత దంపతులు దాతలుగా వ్యవహరించారు. వారి చేతుల మీదుగా రాగి జావా పంపిణీ నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమ నిర్వాహకులు మాదంశెట్టి ఉమాదేవి, భద్రయ్య మాట్లాడుతూ సమాజ సేవకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారం, దాతల ప్రోత్సాహంతోనే ఈ సేవా కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని మానవత్వాన్ని చాటాలని సూచించారు.ఈ కార్యక్రమం ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలిచి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా ఉత్సాహాన్ని కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకే పోటీలు: డీఈవో వెంకటేశ్వర్లు

సంగారెడ్డి, మే 16:వుదయం.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకే వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా సైన్స్ కేంద్రంలో ఆర్ట్, క్రాఫ్ట్, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని డీఈవో పేర్కొన్నారు.

అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు.

గోనెసంచుల కోసం రైతుల రాస్తారోకో

కంది,వు దయం

గోనెసంచుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు శనివారం కంది ప్రాథమిక సహకార కేంద్రం ఎదుట ధర్నాకు దిగారు. ధాన్యం నిల్వ ఉన్నప్పటికీ గోనెసంచులు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం నింపలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రం ముందు రాస్తారోకో నిర్వహించి అధికారులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే తగిన సంఖ్యలో గోనెసంచులు పంపిణీ చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే గోనెసంచులు అందజేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

మృతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

★ పరామర్శించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

దౌల్తాబాద్ మే 15 (వుదయం): దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండా గ్రామానికి చెందిన ఒక లంబాడీ కుటుంబ సభ్యుడు పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వ సహాయాన్ని త్వరగా బాధిత కుటుంబానికి చేరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఐలాపురం కనకయ్య, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదాల రాములు, సర్పంచులు నాగరాజు, నర్సింలు, నాయకులు రైతన భాస్కర్, శ్రీను, ప్రవీణ్ నాయక్, రవి నాయక్, ఇల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని ప్రజలకు సమయానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

★ పరామర్శించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

దౌల్తాబాద్ మే 15 (వుదయం): దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండా గ్రామానికి చెందిన ఒక లంబాడీ కుటుంబ సభ్యుడు పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వ సహాయాన్ని త్వరగా బాధిత కుటుంబానికి చేరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఐలాపురం కనకయ్య, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పదాల రాములు, సర్పంచులు నాగరాజు, నర్సింలు, నాయకులు రైతన భాస్కర్, శ్రీను, ప్రవీణ్ నాయక్, రవి నాయక్, ఇల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని ప్రజలకు సమయానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలి: సీపీఐ డిమాండ్

*** గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో**
*** కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే దేశంలో నిత్యావసరాల ధరల పెరుగుదల**
*** మోడీ ప్రభుత్వం పేద ప్రజలపై మోయలేని భారం మోపుతోంది: పార్టీ నాయకులు ఆగ్రహం**

గజ్వేల్, మే 16 (వుదయం ప్రతినిధి) రోజురోజుకూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపుతోందని సీపీఐ పార్టీ గజ్వేల్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే దేశంలో ధరల పెరుగుదల నియంత్రణ లేకుండా పోయిందని వారు ధ్వజమెత్తారు. శనివారం పెంచిన ఇంధన, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ధరలను పెంచుకుంటూ పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఛార్జీలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయని, దీనివల్ల సామాన్య ప్రజలు బతుకలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోను ఉద్దేశించి గజ్వేల్ నియోజకవర్గ సీపీఐ ఇన్‌ఛార్జ్ శివలింగ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలపై మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ. 993 పెంచి సామాన్యుడికి దూరం చేసిందని విమర్శించారు. గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పైన రూ. 50 మేర పెంచి వంటింటిపై భారం మోపారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 చొప్పున పెంచడం ‘మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా’ మారిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సామాన్య ప్రజలను, కార్మికులను ఏకం చేసి దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కొండకింది పోశయ్య, మొట్ట శ్రీను, పార్టీ నాయకులు పోతుల శంకరయ్య, వెంకటేశం, విజయ్, ఆటో కార్మిక సంఘం నాయకులు రాజయ్య, బాబు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

యూనియన్ అధ్యక్షుడిగా కౌడ నరేష్ యాదవ్ ఎన్నిక

★ ఏకగ్రీవంగా ఎంపిక – డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ

దౌల్తాబాద్ మే 15 (వుదయం): దౌల్తాబాద్-గజ్వేల్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మండల పరిధిలోని మల్లేశంపల్లి గ్రామానికి చెందిన కౌడ నరేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ సభ్యులు కలిసి ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కౌడ నరేష్ యాదవ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఏ ఆపద వచ్చినా తాను ముందుండి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవిని అప్పగించిన ప్రతి ఆటో డ్రైవర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం మనందరి బాధ్యత

సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

నారాయణపేట టౌన్ మే16 (వుదయం ప్రతినిధి)

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం మనందరి బాధ్యత అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. నారాయణపేటలోని రెవిన్యూ డివిజినల్ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా,వాణిజ్య లైంగిక దోపిడీ న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. దానిలో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ అమాయక మహిళలు, పిల్లలు ఈ రక్కసి బారిన పడుతున్నారు. మెరుగైన భవిష్యత్తు, ఉద్యోగం లేదా మంచి జీవితాన్ని ఇస్తామంటూ మాయమాటలు చెప్పి, వారిని బలవంతంగా చీకటి ప్రపంచంలోకి కొందరు లాగుతున్నారు వీరిని అడ్డుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దీనిపై ప్రజలకు యువతకు అవగాహన కల్పించాలన్నారు. రక్షించబడిన బాధితులకు వైద్య, మానసిక సాయం, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని సమాజంలో భాగస్వామ్యం చేయాలన్నారు. మానవ అక్రమ రవాణా ఇది ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేరపూరిత వ్యాపారం, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని, ప్రధానంగా మహిళలు, పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. అక్రమ రవాణాదారులు బాధితులను నియంత్రించడానికి తరచుగా హింస, బెదిరింపులు, ఇందులో సురక్షితమైన గృహవసతి, వైద్య , మానసిక ఆరోగ్య సంరక్షణ, న్యాయ సహాయం, పునః అక్రమ రవాణాను నివారించడానికి ఆచరణీయమైన జీవనోపాధి ప్రత్యామ్నాయాలు ఉంటాయని ప్రతి ఒక్కరు దీనిని గమనించాలన్నారు. యుక్తవయస్సు రాకముందే పెళ్లి చేయడం సరైన విద్య, నైపుణ్యాలు లేకపోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు కోల్పోయి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని జీవితాలను పాడు చేసుకుంటున్నారు అన్నారు. బాల్య వివాహాల కి పూర్తిగా అడ్డుకట్ట వేసి బాల్యకార్మిక వ్యవస్థ ని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎల్ రమేష్, శంకర్ నాయక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, తిరుపతయ్య (డి.సి.పీ.యూ), క్రాంతి రేఖ సఖి సెంటర్ కోఆర్డినేటర్, నర్సిములు డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ,డాక్టర్.జాం రాజ్ ఎం.ఓ యూపీహెచ్, ఏ. వెంకటేశ్వర్లు ఎస్.ఐ, అశోక్ కుమార్ డీఎంహెచ్ఓ, విజయ కుమార్, నందు నామాజీ సీనియర్ అడ్వకేట్, క్రాంతి పనెల్ అడ్వకేట్, జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు హాజమ్మ ,పీ.ఎల్.విస్, ఆశ కార్యకర్తలు,మహిళా సంఘాలు పాల్గొన్నారు.

అంబేద్కర్ కళాభవన్ పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి

రూ.3 కోట్లతో నిర్మాణం.. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

కొల్లాపూర్, మే 16 (వుదయం ప్రతినిధి)

సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ‘అంబేద్కర్ కళాభవన’ నిర్మాణ పనులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. శనివారం ఆయన నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించి, పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన నమూనాను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. స్థానిక కళాకారుల ప్రతిభా ప్రదర్శనలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ కళా భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.పనుల్లో వేగం పెంచాలని, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

టూరిజం వీక్ సెలబ్రేషన్2026

గద్వాల మే 16 (వుదయం ప్రతినిధి) కలెక్టర్ ఆదేశాల మేరకు “ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో “టూరిజం వీక్ సెలబ్రేషన్స్-2026” కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం, యువతలో పర్యాటకంపై అవగాహన కల్పించడం, పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమాలు ఈ నెల 18 నుండి 23వ తేదీ వరకు జిల్లా మరియు మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మే 18: యువ టూరిజం కార్యక్రమంలో భాగంగా పర్యాటక అవగాహన ర్యాలీలు, యువతతో ఇంటరాక్షన్ కార్యక్రమాలు, టూరిజం ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి.మే 19: టూరిజం అవగాహన దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రజా ప్రదేశాలలో పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు.మే 20: హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గద్వాల కోట, అలంపూర్ ఆలయాలు తదితర చారిత్రక ప్రదేశాలలో వారసత్వ నడక కార్యక్రమాలు.మే 21: లోకల్ టూరిజం ఇన్ఫ్లుయెన్సర్స్ & యూట్యూబర్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా సోషల్ మీడియా ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రచారం మరియు డిజిటల్ టూరిజం అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.మే 22: స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన, పరిశుభ్రత కార్యక్రమాలు మరియు అవగాహన ర్యాలీలు నిర్వహించబడతాయి. మే 23: హెరిటేజ్ ప్రదేశాలలో క్లీన్ నెస్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చారిత్రక మరియు పర్యాటక ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలు, వారసత్వ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.జిల్లాలోని యువత, విద్యార్థులు, ప్రజలు ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది

..టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వుదయం

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంగారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన విద్యా వారోత్సవాలకు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళాశాల లో ఆన్లైన్ తరగతుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మానిటర్ లను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. భవిష్యత్తు పై స్పష్టమైన దృష్టి తో ఇప్పటి నుండే కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, ప్రిన్సిపాల్ సునీత, లెక్చరర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

వైభవంగా విద్యా వారోత్సవాలు, విద్యా వారోత్సవాల్లో మెరిసిన విద్యార్థుల ప్రతిభ, గ్రామీణ విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉంది, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,

నాగర్ కర్నూల్ మే 16 (వుదయం ప్రతినిధి)

విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని విషయాలను మాత్రమే నేర్చుకోవడం సరిపోదని, జీవితంలో విజయవంతం కావాలంటే ఇతర రంగాల్లో కూడా చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, వేదికపై మాట్లాడే ధైర్యం మరియు కళాత్మక ప్రతిభను పెంపొందిస్తాయని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారుప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యా ప్రదర్శనలు, ప్రతిభా ప్రదర్శనలతో సభా ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు స్వాగత నృత్యాలు, జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలు, సామాజిక సందేశాలతో కూడిన నాటికలను ప్రదర్శించి అతిథులను అలరించారు. విద్యార్థులు రూపొందించిన టిఎల్ఎం ను తిలకించి, విద్యార్థుల ప్రతిభను చూసి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా, సృజనాత్మక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి విద్యా వారోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ సమాజ నిర్మాణంలో విద్యార్థులే ప్రధాన శక్తిగా నిలుస్తారని, అందుకే వారిలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. డిజిటల్ విద్య, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, మౌలిక వసతుల అభివృద్ధి, ఆంగ్ల మాధ్యమ బోధన వంటి చర్యల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిని ఉన్నత లక్ష్యాల దిశగా నడిపించాలని సూచించారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించగలడని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగల సామర్థ్యం కలిగి ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం లభిస్తే దేశానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, సైన్స్ ప్రదర్శనలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు, మెడల్స్, బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్, నూరుద్దీన్, వెంకటయ్య మురళీధర్ రెడ్డి శోభారాణి, షర్ఫుద్దీన్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్ రావు, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం మంత్రి జూపల్లి కృష్ణారావు

దయాలసిస్ కేంద్రానికి నేటి నుంచి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా

ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

కొల్లాపూర్, మే 16 (వుదయం ప్రతినిధి)

పేద, మధ్యతరగతి ప్రజలు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ వైద్యశాలల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, రోగులకు అందుతున్న సేవలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరిస్తూ, ఆసుపత్రికి నేటి నుంచే 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి ప్రకటించారు.ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ దవాఖానాల్లోనే అన్ని వసతులు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా ఆధునిక వైద్య సేవలు, పరీక్షలు, నాణ్యమైన మందులు ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే పూర్తిస్థాయి సేవలను మరింత విస్తృతం చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యుత్ అంతరాయం కారణంగా దయాలసిస్ రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయించినట్లు మంత్రి వెల్లడించారు. నేటి నుంచి ఎలాంటి బ్రేక్ లేకుండా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. దీనివల్ల రోగులకు సకాలంలో, సురక్షితంగా వైద్యం అందుతుందన్నారు. అలాగే దయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు, ఏసీల ఏర్పాటుతో పాటు రోగుల కోసం ప్రత్యేకంగా మరో అంబులెన్స్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు.గత 2018 సంవత్సరంలో రూ.22 కోట్ల వ్యయంతో మంజూరైన 100 పడకల నూతన ఆసుపత్రి భవన పనులు పూర్తయ్యాయని, త్వరలోనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా దీనిని ప్రారంభించనున్నట్లు జూపల్లి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి వద్ద రూ.5 లక్షల వ్యయంతో నూతన బస్ షెల్టర్ నిర్మిస్తున్నామని, స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరంతరం పర్యవేక్షిస్తూ రోగులకు అండగా ఉండాలని మంత్రి సూచించారు.

మొక్కజొన్న కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ | ధాన్యం కొనుగోలు, చెల్లింపులు వేగవంతం చేయాలని ఆదేశం

అచ్చంపేట, మే 16 (వుదయం ప్రతినిధి)

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం అచ్చంపేట మండలం చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.రైతుల నుంచి కొనుగోలు జరుగుతున్న ధాన్యం నాణ్యత, తూకాల విధానం, రికార్డుల నిర్వహణ, నిల్వ సదుపాయాలు, హమాలీ, రవాణా ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హమాలీ కొరత, రవాణా ఆలస్యంపై రైతులు ఫిర్యాదు చేయగా, తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. "రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటోంది. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన ధాన్యం స్వీకరించాలి. తూకాల్లో లోపాలు లేకుండా ఖచ్చితత్వం పాటించాలి" అని కలెక్టర్ అన్నారు.ధాన్యం కొనుగోలు పూర్తైన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా చూడాలని, వేసవి దృష్ట్యా కేంద్రంలో తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు. ధాన్యం నిల్వలో నాణ్యత దెబ్బతినకుండా చూడాలని, రవాణా వేగవంతం చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, సంబంధిత అధికారులు ఉన్నారు.

మహిళా సాధికారతకు యూబీఐ కృషి

గద్వాల మే 16 (వుదయం ప్రతినిధి) దేశ సమగ్ర అభివృద్ధి, గ్రామీణ పురోగతి, మహిళా సాధికారతకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని యుబిఐ మహబూబ్నగర్ ప్రాంతీయ హెడ్ వెంకటేశ్వర్లు అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న యూనియన్ తేజస్ ప్రచారం కింద వ్యవసాయ అవుట్ రీచ్ క్యాంప్ లో భాగంగా హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర బాబు ఆదేశాల మేరకు శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్వాలలోని జిల్లా మహిళా సమైక్య భవనంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు వ్యవసాయ రుణాలు మొత్తం రూ.5.32 కోట్ల విలువైన చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు బలాన్ని చేకూర్చేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ప్రాధాన్యతను గుర్తించి రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత వ్యాపారులకు రుణాలు, రైతులకు పంట రుణాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గ్రామీణ నిరుద్యోగ యువత బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ ముషాహిదా బేగం, ఏపీడీ శ్రీనివాసులు, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రావు, బ్యాంకు గద్వాల మేనేజర్ ముఖేష్, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

హాజమ్మ సేవలు అభినందనీయం సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్

నారాయణపేట టౌన్ మే16 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను అడ్డుకోవడంలో జోగిని నిర్మూలన వ్యవస్థ పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు హాజమ్మ చేస్తున్న సేవలు అభినందనీయమని నారాయణపేట జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ అన్నారు. నారాయణపేటలోని రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా ,వాణిజ్య లైంగిక దోపిడీ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గత కొంతకాలంగా జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాలను అడ్డుకోవడంలో జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు హాజమ్మ చేస్తున్న సేవలను భుత్వము నుండి ఎలాంటి సహకారాలు లేకున్నా ఆమె ఈ పోరాటంలో కొనసాగుతూ పాల బుగ్గల పసిపాపల జీవితాలను కాపాడుతూ వారికి చిరు దీపంలా నిలుస్తున్నారని ఆమె కొనియాడారు. ఇలాంటి వారిని ప్రోత్సహించే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఇలాంటి వారిని గుర్తించినప్పుడే అమాయక మహిళలను పిల్లలను ఈ రక్కసి బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. మెరుగైన భవిష్యత్తు, ఉద్యోగం లేదా మంచి జీవితాన్ని ఇస్తామంటూ మాయమాటలు చెప్పి, వారిని బలవంతంగా చీకటి ప్రపంచంలోకి లాగుతున్నారని అలాంటి వారి గుట్టు రట్టు బయట పెట్టేందుకు జోగిని వ్యతిరేక పోరాట సమితి లాంటి వ్యవస్థలలో హాజమ్మను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు రావాలని జడ్జి పిలుపునిచ్చారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో దీనిపై ప్రజలకు యువతకు అవగాహన కల్పించి మహిళలను బాలికలను కాపాడే బాధ్యత హాజమ్మతో పాటు మనందరి పైన ఉందన్నారు.

బిసి స్టడీ సర్కిల్‌లో "ఏఐ & లైఫ్ స్కిల్స్" శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, మే 16:వుదయం. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని బిసి స్టడీ సర్కిల్ సంగారెడ్డి ద్వారా "ఏఐ & లైఫ్ స్కిల్స్" పై నాలుగు రోజుల వర్క్‌షాప్/శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. జగదీష్ తెలిపారు.మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం మే 21 నుంచి 26 వరకు బిసి స్టడీ సర్కిల్, సంగారెడ్డిలో నిర్వహించనున్నారు.విద్యార్థులకు లైఫ్‌స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రాథమిక అంశాలు, వివిధ అప్లికేషన్లపై అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జీవనోపాధి కోసం సమర్థవంతంగా వినియోగించే విధంగా తీర్చిదిద్దడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన ఆసక్తి గల అభ్యర్థులు మే 18 నుంచి 20 వరకు సాయంత్రం వరకు బిసి స్టడీ సర్కిల్ కార్యాలయం, వెలుగు ఆఫీస్ క్యాంపస్, బైపాస్ రోడ్, సంగారెడ్డి వద్ద కార్యాలయ వేళల్లో నేరుగా వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 08455 277015, 9494390803 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ట్రాఫిక్ రూల్స్ పై లఘు చిత్రాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ రాజేష్..

మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి నిజాంపేట మండలం ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం కోసం నిజాంపేట ఎస్సై రాజేష్ సూచనల మేరకు గల్లీ గ్యాంగ్ ఛానల్ 'ఒక్క క్షణం' అనే లఘు చిత్రాన్ని రూపొందించడం జరిగింది. ఈ లఘు చిత్రాన్ని శనివారం నిజాంపేట ఎస్ ఐ రాజేష్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, రైటర్ రాజు,గల్లీ గ్యాంగ్ చానల్ సభ్యులు శివ,శ్రీకాంత్, శ్రీధర్,ఉదయ్,రాజు, చంద్రయ్య, అక్షర,ఆరాధ్య ఉన్నారు.

బాల్యం భద్రం.. భవిత స్వర్ణం ఐథోల్‌లో చైతన్య సదస్సు

_పిల్లల హక్కులపై 'సురక్షిత్ బచ్పన్' అవగాహన

ఆపదలో 1098కు డయల్ చేయండి

డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీదేవి_

నాగర్ కర్నూల్ మే 16 (వుదయం ప్రతినిధి)

పిల్లలకు భద్రత కల్పించడం సమాజ బాధ్యత. ఆపదలో ఉన్న ప్రతి బిడ్డను కాపాడుకోవాలి అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఏ.శ్రీదేవి పిలుపునిచ్చారు.రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు డీఎల్ఎస్ఏ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో ఐథోల్ గ్రామపంచాయతీలో శనివారం 'సురక్షిత్ బచ్పన్‌సురక్షిత్ భవిష్య' అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసురక్షితమైన బాల్యమే సురక్షితమైన భవిష్యత్తుకు పునాది. పిల్లలను లైంగిక వేధింపులు, హింస, బాల కార్మిక వ్యవస్థ నుండి రక్షించడం, నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడం, బాల్య వివాహాలు, అక్రమ రవాణాను అరికట్టడమే ఈ కార్యక్రమ లక్ష్యం" అని అన్నారు. రాజ్యాంగం పిల్లలకు జీవించే హక్కు, అభివృద్ధి హక్కు, రక్షణ హక్కు, భాగస్వామ్య హక్కు కల్పించింది. వీటిని కాపాడటం మనందరి కర్తవ్యం అని స్పష్టం చేశారు. పిల్లలకు ఏదైనా ఆపద వచ్చినా, హింసకు గురైనా, బాల కార్మికులుగా కనిపించినా వెంటనే టోల్‌ఫ్రీ 1098కు కాల్ చేయండి. ఇది 24x7 పనిచేసే జాతీయ చైల్డ్‌లైన్ సేవ" అని అన్నారుసదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికాంత్ రావు, ప్రభుత్వ న్యాయవాది జి.పవన శేష సాయి, సర్పంచ్ సంధ్య, పంచాయతీ కార్యదర్శి సుఖజీవన్, పూజారి హరి కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు తదితరులుపాల్గొన్నారు.

ఇంధనం ధరలు పెంపు పట్ల బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

వెల్దండ మే 16 (వు దయం)

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ లీటర్ కి మూడు రూపాయలు పెంచడాని నిరసిస్తూ శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న వెల్దండ మండల కేంద్రంలో మండల భరసా పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,,

మాట్లాడుతూ ఇంధనం ధరలు పెంచడం పట్ల సామాన్యుల జీవితంపై పెనుభారం పడనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో

మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, బారాస నేతలు జోగయ్య, నిరంజన్, ఆనంద్, యాదగిరి, హనుమంత్ నాయక్, భీమయ్య గౌడ్, నరసింహ ముదిరాజ్, ప్రసాద్, ప్రభాకర్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

ప్రపంచ తెలుగు సాహితీ మహాసభలను విజయవంతం చేయండి: ఎమ్మెల్సీ అంజిరెడ్డి

పటాన్ చెరు (వుదయం):ప్రపంచ తెలుగు సాహితీ మహాసభలను విజయవంతం చేయాలని మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు అంజి రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరుగనున్న ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్సీ అంజిరెడ్డి చేతుల మీదుగా అవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలుగు భాషా పరిరక్షణకు బాధ్యతయుతంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగు భాషోద్ధరణకు సాహితీ సభలు ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం,ప్రపంచ తెలుగు సాహితీ మహాసభల జాతీయ సమన్వయకర్తలు , స్థానిక కవులు తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు మోటూరి నారాయణరావు శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అరవా, శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షులు జె.వి.కుమార్ చేపూరి, ప్రముఖ కవి, రచయిత, దర్శకులు గూండ్ల నారాయణ తదితరులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారిని గౌరవ ప్రధంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కవులు తదితరులు పాల్గొన్నారు

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కు ఘన సన్మానం

కల్వకుర్తి మే 16 (వు దయం)

ప్రముఖ సంఘ సేవకులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ 76వ జన్మదిన వేడుకలు శనివారం కర్నూలు పట్టణం లోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మల్లికార్జున సత్రం అధ్యక్షులు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ డైరెక్టర్లు బచ్చు రామకృష్ణ, గారి ఆధ్వర్యంలో టీజీ వెంకటేష్ గారికి క్రేన్ ద్వారా గజమాలవేసి ఆయన చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో బల్ల శ్రీరాములు మొగుళ్ళపల్లి ఉపేందర్,, బాలస్వామి, రామ్మోహన్ , ఉప్పల శ్రీధర్, పోలా సాయిబాబు పోలా విష్ణు, ఏవి మధు, అల్లాడి శీను, కైలాస్ నవీన్, బాదం శ్రీను, మిర్యాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆయన చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట విజయవంతం చేయాలి

జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో నిర్ణయం

సంగారెడ్డి వుదయం.

సంగారెడ్డి జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం, డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్చడం లక్ష్యంగా జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో అధికారులు జిల్లాలో 5 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 5,903 మంది పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. గత విద్యాసంవత్సరంలో మొదటి తరగతిలో 10 వేల మంది విద్యార్థులు చేరగా, ఈ ఏడాది మొత్తం 1,24,000 ప్రవేశాల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు వెల్లడించారు. డ్రాపౌట్, నెవర్ ఎన్రోల్డ్ విద్యార్థులను గుర్తించి ప్రధాన విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. మెట్రిక్ స్కాలర్‌షిప్‌లపై అవగాహన కల్పించనున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశ అవకాశాలపై కూడా తల్లిదండ్రులకు సమాచారం అందించనున్నారు. పాఠశాలల్లో యూనిఫాంలు, పారిశుధ్యం, మరుగుదొడ్ల మరమ్మతులు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. మరుగుదొడ్ల కొరత ఉన్న పాఠశాలల్లో తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల కోసం సమ్మర్ క్యాంపులు నిర్వహించి వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, భద్రత, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా CSR నిధుల ద్వారా పాఠశాలల అభివృద్ధి, విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల అవసరాల తీర్చడంపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతిరోజూ అడ్మిషన్ వివరాలను సమీక్షిస్తూ లక్ష్య సాధన కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. వెంకటేశ్వర్లు, ఎంఈఓలు, డిప్యూటీ సీఈవో స్వప్న, మెప్మా పీడీ రామాచారి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీష్, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ సూర్యారావు, డీటీడీఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 20 న లోక్ అదాలత్

నాగర్ కర్నూల్ మే 16 (వుదయం ప్రతినిధి)

జూన్ 20వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా జడ్జి బి.రమాకాంత్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోర్టు సమావేశ మందిరంలో ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ పోక్సో జడ్జి నజీమా సుల్తానా, సబ్ జడ్జి శ్రీదేవితో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మూడు నెలలకు ఒకసారి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని అన్నారుజిల్లాలో గతంలో నమోదు కంటే ఎక్కువగా కేసుల పరిష్కారం చేశామన్నారు. కక్షిదారులు ఖర్చు లేకుండా సున్నితంగా నష్టం లేకుండా జరిగే ప్రక్రియ లోక్ అదాలత్ అన్నారు. చిన్నచిన్న పట్టింపులు విడిచి పెట్టాలని, రాజీ కుదుర్చుకోవడం చాలా మంచి పరిణామం అన్నారు. కేసులు, కోర్టులతో అప్పటికే చాలా విలువైన కాలం నష్టపోయామని కక్షి దారులు గుర్తించాలి అన్నారు. ఆలస్యం జరిగాక రాజీ చేసుకుంటే ఎక్కువగా లాభం ఉండదని,అందుకే త్వరగా రాజీ కుదుర్చుకోవాలని సూచించారు

దౌల్తాబాద్ లో చైన్ స్నాచింగ్ ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి

★ ప్రజలకు దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ సూచన

దౌల్తాబాద్ మే 15 (వుదయం):



జిల్లాలో ఇటీవల చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ సూచించారు. ఆభరణాలు ధరించి నిర్లక్ష్యంగా బయట తిరగడం లేదా ఇళ్ల ముందు పడుకోవడం ప్రమాదకరమని ఆయన తెలిపారు.రాత్రి వేళల్లో బంగారు ఆభరణాలు ధరించి బయట నిద్రించవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారంతోనే ఇలాంటి ఘటనలను నివారించవచ్చని ఎస్సై అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి– డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య

హనుమకొండ టౌన్ మే 16 (వుదయం ప్రతినిధి) :

డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రభుత్వ విభాగాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య పిలుపునిచ్చారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, వరంగల్ నగరపాలక సంస్థ మలేరియా విభాగం, కెఎంసి నర్సింగ్ కళాశాల సహకారంతో మచిలీబజార్ కమ్యూనిటీ హాల్ నుండి హనుమాన్ జంక్షన్ వరకు భారీ అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, కె.ఎం.సి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సునితతో కలిసి డిఎంహెచ్ఓ ఈ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ముందస్తు జాగ్రత్తలతో జూన్ నెలలో వర్షాలు ప్రారంభమై నీటి నిల్వలు పెరిగి, దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయడానికే ఈ ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ జిల్లాలో 2025లో 179 డెంగ్యూ కేసులు నమోదు కాగా, 2026 జనవరి నుండి ఇప్పటివరకు 13 కేసులు నమోదయ్యాయి. గతఏడాది జీఎంహెచ్ పరిధిలో 21, మచిలీ బజార్ ప్రాంతంలో 6 కేసులు నమోదు కావడం వల్లే ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా ర్యాలీ చేపట్టారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి, ఇళ్లలో నీరు నిల్వ ఉండే పాత్రలను ఖాళీ చేసి ఆరబెట్టాలి. దీనివల్ల దోమల లార్వా అభివృద్ధి చెందే గొలుసును తెంచవచ్చు. సమన్వయంతో పట్టణాల్లో GWMC సిబ్బందితో, గ్రామాల్లో పంచాయతీ విభాగంతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ దోమల నియంత్రణకు పనిచేస్తోంది. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో పగిలిన డ్రమ్ములు, డబ్బాలు, కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రభుదాస్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ అనిల్, డాక్టర్ గీత, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ మలేరియా విభాగం సిబ్బంది స్ప్రే పంపులు, ఫాగింగ్ మిషన్లను ప్రదర్శించారు.

చదువుతోపాటు కళలు, క్రీడల్లోనూ రాణించాలి – జిల్లా కలెక్టర్

హనుమకొండ, మే 16 (వుదయం జిల్లా ప్రతినిధి):

విద్యార్థులు కేవలం పుస్తకాల్లోని మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా.. చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించి సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యాచరణ'లో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల "ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే" వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కోలాటంతో కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వయంగా వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వినూత్న ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువుల ప్రదర్శనను, చిత్రలేఖనాలను కలెక్టర్ పరిశీలించి, విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. సంగీతం, నృత్యం వంటి కళల ద్వారా విద్యార్థుల మేధస్సు అభివృద్ధి చెందుతుందని, పిల్లలను అన్ని రంగాల్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆమె కోరారు. కేజీబీవీల్లో ఇలాంటి శిక్షణ కోసం వృత్తి నిపుణులైన ఇన్‌స్ట్రక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా హనుమకొండ బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం, జయగిరి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థుల బంజారా నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, ఎడ్యుకేషన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, జీసీఈఓ సునీత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్పంచ్ పాలకవర్గం ముందడుగు

ఖానాపురం, మే 16 (వుదయం ప్రతినిధి):

గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని పరుచూరి సుబ్బారావు ఇంటి వద్ద నుండి ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి పక్కనే హనుమాన్ విగ్రహం వరకు జిపి నిధులతో సుమారు 270 మీటర్ల పొడవు సైడ్ డ్రైనేజ్ పనులను పాలకవర్గంతో కలిసి సర్పంచ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలంలో రోడ్ల మీద నీరు నిల్వ ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా వర్షాలు పడకముందే సైడ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని లక్ష్యంతో పాలకవర్గంతో సమావేశం ఏర్పాటు చేసుకొని పాలకవర్గం నిర్ణయం మేరకు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలుపుతూ, గ్రామంలోని విడుదలవారీగా అన్ని వాడలకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని గ్రామ ప్రజలకు సర్పంచ్ తెలుపుతూ, సైడ్ డ్రైనేజీ మీద ఆయా ఇంటివారు ఇష్టాను సారంగా ర్యాంపులు కట్టకుండా గ్రామ పంచాయతీ నియమ నిబంధనల మేరకు మాత్రమే సైడ్ డ్రైనేజీలపై ర్యాంపులు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ గ్రామస్తులకు ప్రత్యేకంగా తెలుపుతూ గ్రామపంచాయతీ నియమ నిబంధనలను పాటించకుండా ర్యాంపులు కట్టిన ఇంటి ముందు గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించడానికి వెనుకాడేది లేదని సర్పంచ్ గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమ, శాఖమూరి ముఖేష్ చౌదరి, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాదరావు, చలిగంటి మల్లికార్జున్, ఈలపొంగు కొమురమ్మ, మహమ్మద్ అజహర్, గుండ్లపల్లి మంజుల గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, నాయకులు గ్రామస్తులు డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, కామిశెట్టి సుధీర్, భూక్య నవీన్, తోటకూరి రాజు, మద్రి రామస్వామి, నూనెల కుమారస్వామి, నరహరి, పల్నాటి శ్రీను, కందుల సాంబయ్య, ఓర్సు రవి తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికి అండగా ఉంటా : ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, మే 16 (వుదయం ప్రతినిధి) :

జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూర్చే కృషి చేస్తా..

టియుడబ్ల్యూజే (ఐజేయు) మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..

హనుమకొండ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు నా వంతుగా ఎల్లప్పుడు అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన టియుడబ్ల్యూజే (ఐజేయు) మహా సభకు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. కష్టనష్టాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ తదితర అంశాల్లో తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అనంతరం జిల్లా నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి, జర్నలిస్టుల పట్ల చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. అంతక ముందు విధి నిర్వహణలో పలు కారణాల చేత మృతి చెందిన జర్నలిస్టుల మౌనం వహిస్తూ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 18న విపత్తులపై 'మాక్ ఎక్సర్‌సైజ్': కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

హనుమకొండ, మే 16 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణ రక్షణ, సహాయక చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 18న (సోమవారం) జిల్లాలో 'మాక్ ఎక్సర్‌సైజ్' నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ, పోలీస్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నగర పరిధిలోని ఏడు ప్రాంతాల్లో (టీఎన్జీఓస్ కాలనీ ఫేజ్–2, వివేక్‌నగర్, సమ్మయ్యనగర్, ప్రగతినగర్, గోపాలపూర్, టీవీ టవర్ కాలనీ, యూపీహెచ్‌సీ లస్కర్‌సింగారం) ఈ విన్యాసాలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ముఖ్య సూచనలు చేశారు. ముందస్తు ప్రచారం మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలు ఆందోళన చెందకుండా బల్దియా స్వచ్ఛ ఆటోల ద్వారా ముందస్తుగా విస్తృత అవగాహన కల్పించాలి. సహాయక చర్యల వల్ల వరద ముంపు సమయాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వైద్య సేవలు, భోజన, తాగునీటి వసతుల కల్పనపై అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలి. శాఖల సమన్వయంతో అన్ని శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సిబ్బంది, వాహనాలతో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా విజయవంతం చేయాలి. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఏసీపీ నరసింహారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వరదల నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ ఏర్పాట్లను పరిశీలిన: ఆర్డీవో వెంకటేష్

ములుగు, మే 16(వుదయం ప్రతినిధి) :

18వ తేదీ సోమవారం రోజున ములుగు జిల్లాలో నిర్వహించనున్న వరదల నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్ ఏర్పాట్లను శనివారం ఆర్డీవో వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాల్లో చేపట్టనున్న వాస్తవిక వరద మాక్ డ్రిల్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేష్ మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, సీపీఓ ప్రకాష్ జిల్లా నీటిపారుదల శాఖ అధికారిఅప్పలనాయుడు, డిఎంహెచ్వో గోపాలరావు, మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలలో దోపిడి పర్వం? లోడింగ్ పేరిట అక్రమ వసూళ్లు...!

మహాదేవపూర్ మే16 (వుదయం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక రీచ్లలో నిత్యం జరిగే ఇసుక రవాణాలో పచ్చనోట్ల దోపిడీ పర్వం నిరంతరం కొనసాగుతుందని చర్చలు సాగుతున్నాయి. మహాదేవపూర్ మండలంలో కొనసాగే ఇసుక రీచ్ లలో అక్రమ వసూళ్ల దందాకు తెర లేపిన నిర్వాహకులు ప్రతి రోజు లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి ఆదేశాలతో పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారుల హడావుడి చేసి క్వారీల్లో అక్రమ వసూళ్లను అడ్డుకున్నారు.దీంతో నిబంధనలు పాటించిన కాంట్రాక్టర్లు కొద్ది రోజులు అక్రమాలు లేకుండా కొనసాగించిన నిర్వాహకులు మళ్లీ అక్రమ వసూళ్లకు తెరలేపి వివిధ రకాలుగా వసూళ్లు చేస్తున్నారనే చర్చలు ప్రజల్లో వ్యక్తమౌతున్నాయి. మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక రీచులలో అక్రమాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని,కోట్ల రూపాయలు విలువ చేసే ఇసుక పక్కదారి పడుతుందని దీంతో నిబంధనల ప్రకారం కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అదనపు బకెట్ దందా, లోడింగ్ చార్జి వసూళ్లను ఇదే అదునుగా భావించిన ఇసుక క్వారీ నిర్వాహకులు కొత్త దందాకు తెరలేపారు అని ప్రజలు అనుకుంటున్నారు. ఇసుక రీచ్ కు వచ్చే లారీల వద్ద లోడింగ్ చార్జీల పేరిట 1500 నుండి 2000 వరకు అక్రమ వసూళ్ల పర్వం కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అంతేకాకుండా జెసిబి డ్రైవర్ కు 100 నుండి 200 రూపాయల వరకు ప్రైవేట్ కాంట పేరిట 200 రూపాయలు లారీ యజమానుల నుండి అక్రమ వసూళ్లకు ఇసుక క్వారీ యజమానులు అక్రమాలకు పాల్పడుతుండటం చర్చనీయాంశంగా మారింది క్వారీల యాజమానులు సంబంధిత శాఖలో ఉన్నతాధికారులతో పాటు సిబ్బందిని మచ్చిక చేసుకుని తన ఇష్టం వచ్చినట్టుగా క్వారీలు నడుపుతున్నట్లు మండలంలో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పలు క్వారీలలో తమ సొంత లారీలకు మాత్రం ఇష్టం వచ్చినట్టుగా ఆయా రీచ్ లలో సమయపాలన లేకుండా రాత్రి వేళల్లో లోడింగ చేసుకొని అధిక లోడుతో అక్రమంగా తరలిస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి అని చర్చలు జరుగుతున్నాయి క్వారీలలో యజమానులు సూపర్వైజర్లతో లోడింగ్ చార్జీలు వసూలు చేస్తూ లారీ యజమానులను ఇబ్బంది పెడుతున్న క్వారీలపై చర్యలు తీసుకోవడంలో ఎవరు సాహసించకపోవడం వెనక అంతర్యమేమిటో అని ప్రజలలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీలలో జరుగుతున్న దోపిడి పర్వాన్ని ఆపాలని ప్రజలు కోరుతున్నారు ఓవైపు ప్రభుత్వం ఎలాంటి లోడింగ్ చార్జీలు తీసుకోకుండా లోడింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్న ఇసుక క్వారీ యజమానులు మాత్రం అవేమీ పట్టించుకోకుండా దోపిడిని కొనసాగిస్తుండటం విశేషం అనే చర్చలు జరుగుతున్నాయి.ఈ విషయంపై వివరణ కోరడానికి వుదయం ప్రతినిధి ఫోన్ లో వివరణ కోరడానికి ప్రయత్నించగా స్పందించలేదు.?

డెంగ్యూ నివారణపై ర్యాలీ అవగాహన

ఖానాపురం, మే 16 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని డెంగ్యూ నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్య బృందంచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ జ్యోతి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య బృందంతో కలిసి వైద్యాధికారి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి వైద్యాధికారి మాట్లాడుతూ వర్షపు నీరు గాని, ఇంటి వద్ద కాళ్లు చేతులు కడుతున్న వేస్ట్ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు. ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస్ చారి, వైద్య సిబ్బంది భాస్కర్, పరోషిని, విజయరాణి,వినోద, జ్యోతి, రమాదేవి, ప్రతిభ, హరికిషన్సదానందం తదిరులు పాల్గొన్నారు.

అత్యాధునిక విద్యను అందిస్తున్న కళాశాల! – ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, మే 16 (వుదయం ప్రతినిధి) :

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందిస్తున్నదని హనుమకొండ ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాలలో భాగంగా పింగిళి కళాశాల 2026–27 అడ్మిషన్ పోస్టర్ ను ఎం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. పింగిళి కళాశాలలోని సైన్సు, ఆర్ట్స్, కామర్స్ మొదలైన అన్ని విభాగాలలో అత్యుత్తమమైన , నాణ్యమైన, అత్యాధునిక బోధన అందిస్తున్న పింగిళి కళాశాలలో విద్యార్థినిలు చేరి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎం ఎల్ ఏ సూచించారు.కళాశాలలో బి. ఏ , బి. కాం. కాంప్యూటర్స్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్స్యూరెన్స్ ,బి.బి.ఏ, బీఎస్సీ లైఫ్ సైన్స్, బి.ఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ డైరీ, పౌల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయని, కళాశాలకు జాతీయ స్థాయి న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు, అటానమస్ హోదా ఉన్నదనీ ,సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని, సువిశాలమైన కళాశాల భవనం, అధునాతన సైన్స్ ల్యాబ్ లు, కంప్యూటర్ లాబ్ లు, డిజిటల్ తరగతి గదులలో ఆధునిక బోధన జరుగుతుందనీ, సివిల్స్, గ్రూప్స్ ఇంకా అనేక రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ నిరంతరం జాబ్ మేళాల ద్వారా విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలోఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆరవ రోజు విద్యా వారోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, విద్యా వారోత్సవాల సమన్వయ కర్త డా.డి. రామకృష్ణా రెడ్డి , డా.లకన్ సింగ్, డా. రాజిరెడ్డి, డా. రేణుక, డా.మాధవి, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగిపోవొద్దు

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల

భూపాలపల్లి మే 16(వుదయం విలేకరి)

డబ్బులు, ఉద్యోగాల ఆశ చూపించి మహిళలను, చిన్నపిల్లలను లొంగదీసుకుంటారని ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా బాధితులు, లైంగిక దోపిడీ అనే అంశం పై శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లాలో వెనకబాటుతనం ఉందని, దాన్ని ఆసరాగా చేసు కొని నేరస్థులు మోసాలు చేస్తారని అన్నారు. ప్రజల్లో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాలు జరగకుండా కట్టడి చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సి.డి.పి.ఓ. రాధిక రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రీ, లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ అసిస్టెంట్ జి. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ నీటిపారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

జయశంకర్ భూపాలపల్లి మే 16 (వుదయం జిల్లా ప్రతినిధి)

పెండింగ్ నీటిపారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నీటిపారుదల పనులను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న వివిధ నీటిపారుదల పనులను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు.

రైతులకు సాగునీరు సమృద్ధిగా అందేలా పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అని ప్రకటనలో వెల్లడించారు.

ప్రమాదంగా మారిన బావి పూడ్చివేత పనులను ప్రారంభించిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

హసన్ పర్తి, మే16 (వుదయం ప్రతినిధి):

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం గంటూర్ పల్లి, కేశవపూర్ రహదారిలో ప్రమాద భరితంగా నెలకొన్న బావి పూడ్చివేత పనులకు స్వచ్ఛందంగా గంటూర్ పల్లి సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చల్లా రాకేష్ రెడ్డి స్వచ్ఛందంగా శ్రీకారం చుట్టారు. శనివారం రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో గంటూర్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా ఉన్న బావి పూడ్చివేత పనులను కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బావి పూడ్చివేత పనులనుఏసీపీ సహకారంతో తాను స్వచ్ఛందంగా చేపట్టామని తెలిపారు. రహదారిపక్కనే బావిఉండడంతో రెండు గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతూ, భయాందోళనలకు గురి అయ్యే వారని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న బావి పూడ్చివేత పనులను చేపట్టడం పట్ల సంతోషంకరంగా ఉందని తెలిపారు. పంచాయతీ ఎన్నికల్లో తాను ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా బావి పూడ్చివేతతో పాటు మహిళలు బతుకమ్మ ఆడడానికి స్థలం చదును పనులు పూర్తి చేస్తామని వివరించారు.

పెట్రోల్ ధరల పెంపుతో ప్రజలపై భారం వెంటనే తగ్గించాలి

చిట్యాల మే 16(వుదయం ప్రతినిధి)



పెట్రోల్ ధరల పెంపుతో ప్రజలపై భారం పడుతుందని వెంటనే తగ్గించాలి అని సిపిఐ ఎం ఎల్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పెట్రోల్ ధరలు మరోసారి పెరగడంతో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఆటో క్యాబ్ డ్రైవర్లపై తీవ్ర భారం పడుతోందని వెల్లడించారు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి అని వ్యవసాయ పనులకు ట్రాక్టర్, పంప్‌సెట్, వాహనాలకు ఇంధనం తప్పనిసరి. ధరల పెంపు రైతుల ఉత్పత్తి వ్యయాన్ని మరింత పెంచుతోందని ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న మధ్యతరగతి ప్రజలపై ఇది అదనపు భారంగా మారిందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న అదనపు సెస్, పన్నులను తగ్గించి ధరలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని ప్రజల జీవన వ్యయం పెంచే ఇటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మద్రి తండాలో భూతగాదాలతో రక్తపాతం..

కత్తులు కర్రలతో దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు..

రాయపర్తి : మే 16(వుదయం ప్రతినిధి):

మద్రి తండలో ఉద్రిక్తత నెలకొంది. సూర్య తండా గ్రామ పరిధిలోని మద్రి తండ లో జరిగిన ఘర్షణలో కత్తులు కర్రలతో దాడి చేయడంతో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని వెంటనే ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన గ్రామస్తులకు కథనం ప్రకారం మద్రి తండకు చెందిన రామావత్ గ్యాస్య, రామావత్ రేఖ్యా అనే ఇద్దరు అన్నదమ్ములు కొంతకాలంగా భూతగాదాలు ఉన్నాయి. ఆస్తి పంపకాలు హద్దుల విషయంలో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తడంతో కుటుంబం రెండు వర్గాలుగా చీలిపోయింది. గత కొన్ని రోజులుగా ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి వాగ్వాదాలు జరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు. నిన్న రాత్రి వివాదం మరోసారి భగ్గుమంది రమావత్ గ్యాస వర్గానికి చెందిన కిరణ్ రాజేందర్ తో కలిసి అకస్మాత్తుగా దాటికి పాటుపడ్డారు. ఈ దాడిలో రమావతి రేఖ్య ఆయనే కుమారులు నవీన్ జీవన్ లపై కత్తులు కర్రలతో విరుచుపడ్డారు. దాడి తీవ్రంగా ఉండడంతో ముగ్గురికి తల చేతులు కాళ్లపై తీవ్ర గాయాలు అయ్యాయి రక్తపు మడుగుల తో పడిపోయిన వారిని చూసి గ్రామస్తులు ఒకసారి ఉలిక్కిపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఉద్యమ కారుల గుర్తింపు పక్రియపై టి యు ఎఫ్ హర్షం

మహాదేవపూర్ మే 16 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేయడం పట్ల తెలంగాణ వాదులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధి ఎండీ అయుబొద్దీన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి కలికోట దేవేందర్ టీయూఎఫ్ మహదేవపూర్ మండల ఉపాధ్యక్షుడు ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

డయాగ్నొస్టిక్ హబ్‌ను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ రాజేశం

హనుమకొండ టౌన్, మే 16 (వుదయం ప్రతినిధి):

రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టీబీ) డాక్టర్ ఏ. రాజేశం శనివారం జీఎంహెచ్ ప్రాంగణంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ (టీ-హబ్)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన హబ్‌కు ప్రతిరోజూ వస్తున్న శాంపిల్స్ వివరాలు, జరుగుతున్న పరీక్షలు, వివిధ కేంద్రాల నుంచి వస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది వివరాలు, సాంకేతిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ రోజుల్లో ప్రతిరోజూ 400 వరకు, మంగళవారం 'ఆరోగ్య మహిళ' క్లినిక్ రోజున 500 నుండి 550 వరకు శాంపిల్స్ వస్తున్నాయని ఇంచార్జ్ అధికారి జాయింట్ డైరెక్టర్‌కు వివరించారు.వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం సందర్శనఅనంతరం డాక్టర్ రాజేశం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నుండి టీ-హబ్‌కు పంపుతున్న శాంపిల్స్ వివరాలను,పంపే విధానాన్ని పరిశీలించారు. 'టీబీ ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా పరిధిలో జరిగిన స్క్రీనింగ్ వివరాలను, ఎక్స్రే పరీక్షల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు.ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బందితో సమీక్షతర్వాత వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది, ఎన్జీవోలతో జాయింట్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య, వరంగల్ డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి మహేష్, జీఎంహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఆకస్మిక తనిఖీ డిఎంహెచ్ఓ

రాయపర్తి మే 16 (వుదయం ప్రతినిధి):

రాయపర్తి మండల పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరము కొత్తూరు లలో కొత్తగా నిర్మిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ రికార్డులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు పరిశీలించడం జరిగినది. గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలపై నిర్దేశించిన సమయానుకూలంగా నిర్వహించి వ్యాక్సిన్ 100% పూర్తి చేయాలని కోరినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలలో ప్రజలకు అందించవలసిన సేవల పైన అవగాహన కల్పించి పరీక్షలు చికిత్సలు చేయాలని కోరినారు.ఎండాకాలంలో అధిక వేడి ఉన్నందువలన వడదెబ్బ సంభవించే ప్రమాదం ఎక్కువగా చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు ఎక్కువ ఉద్భవించే అవకాశం ఉంటుంది. వారికి వడదెబ్బ గురించి తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా జీవించాలని తెలిపినారు.ఈ సమయములో ప్రజలు ఎవరైనా వారి వారి పనుల నిమిత్తం ఉదయం 10గంటల లోపు సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బయటికి వెళ్లాలని తెలిపినారు. పని ఉన్నట్లయితే తనకు రుమాలు టోపీ గొడుగు మొదలగు వాటిని ధరించి సన్స్ట్రోకు గురి కాకుండా ఉండాలని కోరినారు. సన్ స్ట్రోక్ గురి అయిన వెంటనే వారికి వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సరియైన చికిత్సలు అందించడం జరుగుతుందని ప్రజలు కూడా ముందుగా ఇంటిలో ఉన్న ఓఆర్ఎస్ ద్రావణం కొబ్బరి నీళ్లు మజ్జిగ ఎక్కువ మోతాదులో తీసుకోవాలని కోరినారు. ఈ సమయంలో చర్మవ్యాధులు వ్యాప్తి చెంది అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చర్మ సంబంధిత ఏ సమస్యలు ఉన్న ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా తగినచికిత్సలుచేయించుకోవాలని కోరినారు. ఆశ కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ఉద్యోగ సమయ ధర్మాన్ని పాటించి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారులు సీసీ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ కు 36 మంది దేహదాన హామీ

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 36 మంది తమ కుటుంబ సభ్యుల సహకారంతో శరీర దానం చేపిస్తామని అంగీకారం తెలుపుతూ... తమ దేహ దాన హామీ పత్రములను తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ " ద్వారా కె ఎం సి వరంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య గారికి, అనటమీ విభాగపతి డాక్టర్ శశికాంత గారికి ఇవ్వడమైనది. వారు 36 మంది అంగీకార శరీర దాతలను అభినందిస్తూ... విల్ బాడీ డొనేషన్ సర్టిఫికెట్స్ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇచ్చారు, ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య గారు మాట్లాడుతూ... అంగీకార పత్రములు ఇవ్వడం ద్వారా కుటుంబ సభ్యులు బంధుమిత్రులూ అంగీకార దాతల కోరిక మేరకు మరణానంతరం దేహదానం తప్పక చేస్తారని నమ్మకం కుదురుతుంది, మరియు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని వారిని అభినందిస్తూ అన్నారు మరిన్ని వివరాల కోసం 8790548706,9490133650 సెల్ నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ఉపాధ్యక్షురాలు పద్మ వరంగల్ జిల్లా అధ్యక్షులు కె మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అనుమకొండ జిల్లా అధ్యక్షులు పి వేణు అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్ యాదగిరి ప్రణయ్ పాల్గొన్నారు.

గన్నారంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక...

రాయపర్తి మే 16 (వుదయం ప్రతినిధి):

మండలం గన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల కుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదే శాల మేరకు నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా అల్లాడి కరుణాకర్, ప్రధాన కార్యదర్శులుగా జనగాం యాకయ్య చిన్న (గని), రాజుడి దయాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా రసాల రత్నాకర్, ప్రధాన కార్యదర్శులుగా రసాల నాగరాజు, అబ్బరబోయిన సాయి. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేడ క్రాంతి, బీసీ సెల్ అధ్యక్షుడిగా సుంకరి రాజు. సోషల్ మీడియా అధ్యక్షుడిగా గూడెల్లి యాదగిరి ఎన్నికైనట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, గ్రామ కమిటీ ఎన్నికల పరిశీలకులు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట మే 16 (వుదయం ప్రతినిధి):

హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వం తరపున అందుతున్న వైద్య సహాయంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన గట్టిగొర్ల మహాలక్ష్మమ్మ చంద్రుగొండ మండలం అన్నారం తండా కు చెందిన బానోత్ దినేష్ కు అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం నుంచి చెరొక రూ.2.50 లక్షల చొప్పున మొత్తం రూ.5 లక్షల ఎల్ ఓ సి చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య, అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పామర్తి సుస్మిత, దమ్మపేట మండలం లచ్చాపురం దిబ్బగూడెం గ్రామానికి చెందిన గురింద గోపాలరావు ను పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

ఫెర్టిలైజర్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

జయశంకర్ భూపాలపల్లి మే 16 (వుదయం జిల్లా ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టిపిఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కట్కం అశోక్, ఉపాధ్యక్షులుగా నలిగేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రాజు, కోశాధికారిగా కందునూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా తొగరి శ్రీనివాస్, తడకల జగదీష్, కార్య నిర్వాహక కార్యదర్శిగా ఒల్లాల రాంబాబు, కార్యదర్శిగా లింగంపల్లి తిరుపతి, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి బాబురావులతోపాటు మరో 22 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలని, జిల్లాలో డీలర్లకు ఏవైనా సమస్యలు ఎదురైనట్లయితే ముందుండి పోరాడాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు, డీలర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, అన్ని కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

హనుమకొండ, మే 16 (వుదయం ప్రతినిధి):

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణను ఆనుకుని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.TUWJ(IJU) రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె విరాహత్ అలీ, రాంనారాయణ లు రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు సొంత డబ్బులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు. త్వరలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కంకణాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కౌశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రెటరీ, పొడికొట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది: గోలి మధుసూదన్ రెడ్డి

కోదాడ మే 16(వుదయం)

కోదాడ పట్టణ పరిధిలోని అల్వాలపురం గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేయకుండా రైతులను నట్టేట ముంచిందని విమర్శించారు. మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫసల్ బీమా యోజన అమలు చేయడంతో పాటు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, వెలివోలు చిట్టిబాబు, కనగాల వెంకట రామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, యడ్లపల్లి రామారావు, వెంకట నరసయ్య, గోదేశీ లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణం ఒక ఉద్యమంలా సాగాలి: ఎంపీడీఓ బండారు యాదగిరి

: కళాజాత బృందాల ఆటపాటలతో ఐదు గ్రామాల్లో జలశక్తి అభియాన్ ప్రచారం:ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో నీటి సంరక్షణపై అవగాహన సదస్సులు

చండూరు, మే 16 (వుదయం):

వర్షపు నీరు వృథా కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ప్రాంగణాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని చండూరు ఎంపీడీఓ బండారు యాదగిరి ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోడంగిపర్తి, తాస్కానిగూడెం, పుల్లెంల, ఇడికూడ, శిర్దేపల్లి గ్రామాలలో కళాజాత బృందాల ద్వారా నీటి సంరక్షణపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎంపీడీఓ మాట్లాడుతూ.. భూగర్భ జలాల పెంపుదల, వర్షపు నీటిని సంరక్షించుకోవడం మనందరి కనీస బాధ్యతని, గ్రామాల్లోని ప్రతి ఇంటి పరిధిలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నీటి పొదుపు పద్ధతులను పక్కాగా పాటించాలని కోరారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతతో పాటు నీటి సంరక్షణపై పంచాయతీ పాలకవర్గాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. వేముల పుష్ప వీరేశం ఆధ్వర్యంలోని కళాజాత బృందం తమ ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించింది. ఈ కార్యక్రమంలో బోడంగిపర్తి సర్పంచ్ బొమ్మల సుగుణమ్మ, తాస్కానిగూడెం సర్పంచ్ కొండా రజిత రవి, పుల్లెంల సర్పంచ్ ముక్కముల వెంకన్న, ఇడికూడా సర్పంచ్ పాల్వాయి రమాదేవి, శిర్దేపల్లి సర్పంచ్ దామెర రాములు, మండల ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్, డీఆర్డీఏ డీపీఎం సోమయ్య, ఏపీఎం యాదయ్య, ఎంపీఓ కోటయ్య, ఉప సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సరస్వతి నది అంత్య పుష్కరాలు ఘనంగా నిర్వహించాలి మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి మే 16 (వుదయం జిల్లా ప్రతినిధి)

సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు అని పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు . ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు రాష్ట్ర గవర్నర్ కూడా పవిత్ర స్నానంలో పాల్గొననున్నారన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ఆలయం పరిసరాల్లో పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర తరహాలో ఈ పుష్కరాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు చేయనున్నారని తెలిపారు. ఉదయం హోమాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, రవాణా, తాగునీరు, భద్రత, ప్రోటోకాల్ వంటి అన్ని అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గతంలో 2012లో జరిగిన పుష్కరాలకు సుమారు 2 లక్షల మంది మాత్రమే హాజరయ్యారని, కానీ గత ఏడాది జరిగిన ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సారి పుష్కరాలలో ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవం, పిండప్రదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు, షటిల్ సేవలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శుభ్రత చర్యలు చేపడుతోందన్నారు. వైద్యశాఖ వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించనుందని తెలిపారు.పోలీసు శాఖ పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, వాచ్ టవర్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్. ముకుందరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పంచాయతి రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు అని ప్రకటనలో వెల్లడించారు.

శిశు మరణాలపై సమీక్ష

మాతృ,శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి.. డా.తుకారం రాథోడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 16 (వుదయం ప్రతినిధి)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ ఆధ్వర్యంలో జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై రివ్యూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు గల కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు తెలియజేశారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ , శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిహెచ్ఓ నాగభూషణం , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో ఘనంగా విద్యా వారోత్సవాల 'కల్చరల్ డే'

గట్టుప్పల్ - చండూరు, మే 16 (ఉదయం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు మండలంలో అట్టహాసంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం గట్టుప్పల్ మండల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే (సాంస్కృతిక దినోత్సవం) ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభా పోటీలను నిర్వహించి, ఉత్తమ నైపుణ్యం కనబరిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అదేవిధంగా గట్టుప్పల్ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని వెన్నంటి ప్రోత్సహించిన తల్లిదండ్రులను మండల స్థాయిలో శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడానికే ఈ వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అమృతాదేవి , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప లోకాయుక్త శ్రీ బి.ఎస్. జగ్ జీవన్ కుమార్ భద్రాద్రి శ్రీ సీతారాముల దర్శనం

ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన ఉప లోకాయుక్త

భద్రాచలం, 16 వుదయం

ప్రతినిధి :దక్షిణ అయోధ్యగా ఖ్యాతిగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం లో శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉప లోకాయుక్త శ్రీ బి.ఎస్. జగ్ జీవన్ కుమార్ గారు కుటుంబ సభ్యులతో కలిసి భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థాన ఈఓ, అధికారులు, అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆలయ మహాద్వారం వద్ద స్వాగతం అందుకున్న ఉప లోకాయుక్త గారు అనంతరం ఆలయంలోకి ప్రవేశించి శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలు, చిత్రపటం అందించి దేవస్థానం తరపున ఘనంగా సత్కరించారు.దర్శనం అనంతరం మాట్లాడుతూ భద్రాద్రి క్షేత్రం దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవస్థానంగా నిలిచిందని పేర్కొన్నారు. శ్రీ సీతారాముల దివ్య క్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ పవిత్ర స్థలంలో కలిగే ఆధ్యాత్మిక అనుభూతి వర్ణనాతీతమని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు.భద్రాచలం ఆలయ ఆధ్యాత్మిక వైభవం, చారిత్రక ప్రాధాన్యం, నిత్యకల్యాణ మహోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని ఆయన కొనియాడారు. ప్రత్యేకంగా శ్రీ సీతారాముల కల్యాణం, వైకుంఠ ఏకాదశి, శ్రీరామ నవమి వేడుకలను తిలకించేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి తరలివస్తున్నారని గుర్తు చేశారు.ఉప లోకాయుక్త గారి రాక సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. పలువురు భక్తులు ఆయనతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. భద్రాచలం క్షేత్ర మహిమ గురించి ఆలయ అధికారులు వివరించగా, ఆయన ఆసక్తిగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు, వేద పండితులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

జన గణన కార్యక్రమానికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి - సి.హెచ్. హన్మంత రెడ్డి

సూర్యాపేట జిల్లా మే: 16 (వుదయం)

సూర్యాపేట పట్టణంలో జరిగే జనగణన కార్యక్రమానికి వచ్చేటువంటి ఎన్యుమరేటర్లకు ప్రతి ఒక్కరు సహకరించి తమ వివరాలు తెలపాలని సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి తెలిపారు. పట్టణములో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఎన్యురేటర్లకు పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలిసారి జరుగుతున్న జనగణన అని తెలిపారు. సూర్యాపేట పట్టణంలో జనగణనకు సుమారు 267 మంది ఎనిమరేటర్లు 43 మంది సూపర్వైజర్లు పట్టణంలో పనిచేస్తున్నారని వీరందరూ 48 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

జనగణనలో తొలక భవనాలు కుటుంబాలు ఆస్తుల వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు సూపర్వైజర్లు సుధీర్ రెడ్డి శ్రీనివాసు ఎన్నిమరేటర్ దేవి రెడ్డి ఉమా తదితరులు పాల్గొన్నారు.